మెరిసిన.. మువ్వన్నెల జెండా

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. పార్టీలకు అతీతంగా అందరూ మువ్వెన్నల జెండా ఎగురవేసి భరతమాతకు సెల్యూట్ చేశారు. నాటి త్యాగధనుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ భారత్ ఖ్యాతిని ఇనుమడించేలా పని చేయాలన్నారు. స్వాతంత్య్రం కోసం సర్వం అర్పించిన సమర యోధులకు నివాళి అర్పించారు.

- వాడవాడలా ఎగిరిన జాతీయ జెండా
- మువ్వన్నెలమయంగా మారిన పాఠశాలలు, కార్యాలయాలు
- నాటి త్యాగధనులకు జాతి ఘన నివాళి


కనకమహాలక్ష్మి దేవస్థానంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే వాసుపల్లి, కొల్లి సింహాచలం తదితరులు


జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న కొండా రమాదేవి


జెండా ఎగురవేస్తున్న ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చిరాజు


మత్స్యదర్శిని నౌకలో భామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జెండా పండగ


జాతీయ పతాకానికి వందనం చేస్తున్న డీపీఆర్వో మణిరామ్, అధికారులు, ఉద్యోగులు

దాబాగార్డెన్స్/అల్లిపురం/మహారాణిపేట/దొండపర్తి/సీతమ్మధార/జగదాంబ/కంచరపాలెం : నియోజకవర్గంలో 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాలలు, పాఠశాలల్లో జాతీయ జెండా ఎగురవేసి పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు.

29వ వార్డులో..
29వ వార్డు పెంటవీధి స్కీం బిల్డింగ్ వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు మన్యాల శ్రీనివాస్ జాతీయ జెండా ఎగురవేశారు. బాబా సాహెబ్ అంబేడ్కర్‌కు పూలమాలలు వేశారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో..
కనకమహాలక్ష్మి దేవస్థానంలో ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పిల్లలకు పలకలు, పుస్తకాలు, స్వీట్లు, చాక్లెట్లు అందజేశారు.

పాపాహోంలో..
పాపాహోంలో నిర్వహించిన వేడుకల్లో విశ్రాంత ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కె. లక్ష్మణ్ మోహన్ పాల్గొని మువ్వెన్నల జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో విశ్రాంత జిల్లా జడ్జి ఎస్. నరసింహారావు, పాపాహోమ్ అధ్యక్షుడు డి. సూర్యప్రకాశరావు, కార్యదర్శి టి. హేమచందర్, కోశాధికారి రమేష్‌చంద్ జైన్, ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్, పి. వెంకటేశ్వరరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో..
జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన వేడుకల్లో గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కొండా రమాదేవి పాల్గొని మువ్వెన్నల జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఉద్యోగులు అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా శ్రీశయన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో..
విశాఖ జిల్లా శ్రీశయన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో వేంకటేశ్వరమెట్టపై నిర్వహించిన వేడుకల్లో సంఘం అధ్యక్షుడు తోట వాసుదేవరావు పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో బంటుపల్లి కృష్ణ, పూతి రాజారావు, తోట తరుణ్ శ్రీనివాస్‌దేవ్, మడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పార్టీ నగర అధ్యక్షుడు గొంప గోవిందరాజు జెండా ఆవిష్కరించారు. నేరెళ్లకోనేరులో గల సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

33వ వార్డులో..
వార్డు అధ్యక్షుడు రంధి గోపీకృష్ణ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేపట్టారు. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఎం.రమేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు. బంగారుమెట్ట శ్రీ రామ ఆంధ్ర యువజన సమాజం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి జెండా ఆవిష్కరించారు. సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు. బంగారుమెట్ట సీబీఎం యూపీ హై స్కూల్లో జరిగిన కార్యక్రమంలో అల్లిపురం వాసవీక్లబ్ సభ్యులు డీవీఎస్ఎన్ రాజు జెండా ఆవిష్కరించారు. జీవీఎంసీ మోడల్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకమమాలక్ష్మి జెండా ఆవిష్కరించారు.

34వ వార్డులో..
వార్డులోని చలువతోటలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, కార్పొరేటర్ తోట పద్మావతి, లింగం శ్రీనివాసరావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అచ్చియ్యమ్మపేట జీవీఎంసీ స్కూలు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో తోట పద్మావతి, లింగం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మిలీనియంలో రక్తదాన శిబిరం..
స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ ఆధ్వర్యంలో విజయశ్రీ బ్లడ్ సెంటర్ సహకారంతో సంస్థ ఉద్యోగులతో పాటు విద్యార్థులు రక్తదానం చేశారు.

35వ వార్డులో..
జీవీఎంసీ 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు ఆధ్వర్యంలో గాజులవీధి వద్ద దివంగత నేత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద మంగళవారం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ జాతీయ పతాకం ఎగురవేసి చిన్నారులకు మిఠాయిలు, స్టేషనరీ అందజేశారు.

ఏఎంసీలో..
స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఆంధ్ర వైద్య కళాశాలలో ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్లు డాక్టర్ జి.రాజేంద్రప్రసాద్, డాక్టర్ వి. మన్మథరావు, ఏడీ లోకనాథం పాల్గొన్నారు. నాల్గవ ఏఎంసీ నావికాదళ ఎన్‌సీసీ యూనిట్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యదర్శిని నౌకలో..
భారతీయ మత్స్య పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్స వేడుకలు సముద్రంలోని మత్స్యదర్శిని నౌకలో నిర్వహించారు. భారతీయ మత్స్య పరిశోధనా సంస్థ విశాఖ శాఖ ముఖ్య అధికారి డి.భామిరెడ్డి నౌకలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

పలు సంఘాలు, కళాశాలల్లో..
బెంగాలీ స్వర్ణకార వెల్ఫేర్ సంఘ ఏర్పాటై 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శివానంద్ పాల్గొని మువ్వెన్నల జెండా ఎగురవేశారు. పిల్లలకు స్కూల్ యూనిఫాం అందజేశారు.

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యాలయంలో..
నగరంలోని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యాలయం వద్ద నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో దామోదర సంజీవయ్య మాజీ ఉపకులపతి ఆచార్య వై. సత్యనారాయణ, కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ పాల్గొని జెండా ఎగురవేశారు.

31వ వార్డు ఓంకార్ ఆలయం వద్ద..
జీవీఎంసీ 31వ వార్డు ఓంకార యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు బత్తిన నవీన్‌కుమార్ పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు.

వెనుకబడిన కులాల సేవా సంఘంలో..
గాయత్రీదేవి చారిటబుల్ ట్రస్ట్, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొణతాల శ్రీనివాస్ నేతృత్వంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, గాయత్రిదేవి స్కూల్ ప్రిన్సిపాల్ కొణతాల హరిత, సంఘం ఉపాధ్యక్షురాలు ఆలేటి హేమలత పాల్గొన్నారు. ఏవీఎన్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఏవీ అదీప్ భానోజీరావు పాల్గొని జెండా వందనం చేశారు.

మహిళా కళాశాలలో..
విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్వహించిన జెండా పండగలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శోభారాణి పాల్గొని జెండా వందనం స్వీకరించారు.

ఎమ్మెల్యే వాసుపల్లి నేతృత్వంలో..
ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. 31, 34, 35, 37, 38, 39 వార్డుల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యేతో పాటు ఆయా వార్డుల నాయకులు పాల్గొన్నారు.

జ్ఞానాపురంలో..
జోన్-5 జ్ఞానాపురం జోనల్ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో జెడ్సీ ఆర్‌జీవీ కృష్ణ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు.

41వ వార్డులో..
జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం దయాస్‌వీధి, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ, సెబాస్టియన్‌కాలనీ, జ్ఞానాపురం రైల్వేస్టేషన్ ఆటో స్టాండ్ తదితర ప్రాంతాల్లో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ పాల్గొని పతాకావిష్కరణ చేశారు.

ప్రకృతి చికిత్సాలయంలో..
శ్రీ గాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాలక్షి చారిటబుల్ ట్రస్టు సంయుక్త నిర్వహణలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ప్రకృతి చికిత్సాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.లక్ష్మీనారాయణ మువ్వన్నెల జెండా ఎగుర వేశారు.


పాపాహోంలో జెండా ఎగురవేస్తున్న విశ్రాంత ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ లక్ష్మణ్ మోహన్


రక్తదానం చేస్తున్న మిలీనియం సాఫ్ట్‌వేర్ సంస్థ ఉద్యోగులు

డీపీఆర్వో కార్యాలయంలో..
జిల్లా సమాచార పౌర సంబంధాల కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని సమాచార శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి.మణిరామ్ ఆవిష్కరించారు.

నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..
కలెక్టరేట్ ఆవరణలో ఉన్న జిల్లా నాల్గో తరగతి ఉద్యోగుల కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈగల శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

29, 30 వార్డుల్లో..
వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సీతంరాజు సుధాకర్ 29,30 వార్డుల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సెయింట్ జోసెఫ్‌లో..
సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ నేతృత్వంలో జరిగిన స్వాతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథిగా కాంపోజిట్ టెక్నికల్ రిజిమెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ పల్లవీ వర్మ పతాకం ఎగురవేశారు. వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ హేమ, పీకే జయలక్ష్మి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

27వ వార్డులో..
జీవీఎంసీ 27వ వార్డు దొండపర్తిలో వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వేస్లీ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

వెంకటేశ్వరమెట్టపై..
వెంకటేశ్వరమెట్ట, శ్రీ వెంకట గౌరీ శంకర గ్రంథాలయం ఆవరణలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయం అధ్యక్షుడు భీశెట్టి శ్రీను ఆధ్వర్యంలో చిన్నారులకు చెస్, చిత్రలేఖనం, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్ వంటి ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

భారీ జెండా ప్రదర్శన..
స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్, రోటరీ ఎలైట్ సంస్థ అధ్యక్షుడు టి. దుర్గారావు, రౌండ్ టేబుల్ సంస్థ సభ్యుడు మక్సూద్ అహ్మద్ ముందుగా జాతీయ జెండాను సంస్థ వద్ద ఎగురవేశారు. అనంతరం భారీ జెండాను నగర వీధుల్లో ప్రదర్శించారు. డ్రాయింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

వీసీటీపీఎల్‌లో..
విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ హెడ్ కెప్టెన్ సుదీప్ బెనర్జీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సంస్థ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


సీపీఐ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న జేవీ సత్యనారాయణమూర్తి


33వ వార్డులో చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేస్తున్న గోపీకృష్ణ


చలువతోటలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, తోట పద్మావతి


జెండా వందనం నిర్వహిస్తున్న ఏవీఎన్ కళాశాల కరస్పాండెంట్ భానోజీరావు


విద్యార్థినులనుద్దేశించి మాట్లాడుతున్న విశాఖ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి


శ్రీ రామ ఆంధ్ర యువజన సమాజంలో పతాకావిష్కరణ చేస్తున్న కార్పొరేటర్ వసంతలక్ష్మి తదితరులు


జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీటీపీఎల్ టెర్మినల్ హెడ్ కెప్టెన్ సుదీప్ బెనర్జీ


భారీ జెండాను ప్రదర్శిస్తున్న డాక్టర్ జహీర్ అహ్మద్ తదితరులు


పెంటవీధిలో జాతీయ జెండా ఎగురవేస్తున్న మన్యాల శ్రీనివాస్


జాతీయ పతాకానికి వందనం చేస్తున్న సీతంరాజు సుధాకర్ తదితరులు


జాతీయ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న డాక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు


బెంగాలీ ముస్లిం పిల్లలకు యూనిఫాం అందజేస్తున్న కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్


అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు మిఠాయిలు అందజేస్తున్న కార్పొరేటర్ పూర్ణిమ

క్లుప్తంగా

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన


అష్టదళ పద్మారాధనలో సిరులతల్లి

దాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయ దాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె. శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

17న సహస్ర తులసిపూజ
కనకమహాలక్ష్మి దేవస్థానంలో ఈ నెల 17న సహస్ర తులసిపూజ నిర్వహించనున్నామని ఆలయ ఈవో కె. శిరీష తెలిపారు. ఈ ప్రత్యేక పూజలో పాల్గొనదలిచే భక్తులు పూజా రుసుం రూ.1500 చెల్లించి దంపతులు ఈ పూజలో పాల్గొనవచ్చని ఈవో పేర్కొన్నారు.

విలువైన గ్రంథాల వితరణ


బీరువా, విలువైన పుస్తకాలు అందజేస్తున్న రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ ప్రతినిధులు

దాబాగార్డెన్స్ : రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ స్వామి వివేకానంద సంస్థకు ఒక బీరువా, 500 విలువైన గ్రంథాలను (కథల పుస్తకాలు) మంగళవారం అందజేశారు. విద్యార్థుల్లో విజ్ఞానం, నైతిక విలువలు పెంచేలా నీతి కథల పుస్తకాలు, పెద్ద బాలశిక్ష, డిక్షనరీ తదితర గ్రంథాలను రోటరీ వైజాగ్ కపుల్స్ ప్రెసిడెంట్ కంచర్ల రాంప్రసాద్, కార్యదర్శి కంచర్ల అన్నపూర్ణమ్మ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం పేద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ వైజాగ్ కపుల్స్ బృందం సభ్యులు, స్వామి వివేకానంద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

కనీస పెన్షన్ రూ. 9 వేలు చేయాలి

సీతమ్మధార : తమ కనీస పెన్షన్ రూ. 9 వేలు చేయాలని ఏపీఆర్‌పీఏ అధ్యక్ష, కార్యదర్శులు కె.దీనబంధు, హుస్సేన్ డిమాండ్ చేశారు. స్వాతంత్య్ర దినాన్ని పురస్కరించుకుని తమకు ఆర్థిక స్వాతంత్య్రం కల్పించాలంటూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సనపల ఆంజనేయులు, అధ్యక్షుడు దీనబంధు జెండా ఆవిష్కరించి మాట్లాడారు. తమకు వచ్చే పెన్షన్ మందుల ఖర్చులకు కూడా సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేఎం శ్రీనివాసరావు, ఆర్‌కేఎస్‌వీ కుమార్, పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేటర్ కేఎం కుమార మంగళం, సెంట్రల్ గవర్నమెంట్ పెన్షనర్ల సంఘం నాయకులు చంద్రశేఖర్, టి.కృష్ణ, సూరప్పడు, రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి డీఎస్ఆర్‌పీ మూర్తి, చలపతిరావు, కె.నూకరాజు, బి.రాంప్రభు, తులసీరాం, ఆదారి సత్యనారాయణ, పెన్షనర్లు పాల్గొన్నారు.

చీరకు నిప్పంటుకుని వృద్ధురాలు మృతి

అల్లిపురం : చీరకు నిప్పంటుకుని వృద్ధురాలు మృతి చెందిన ఘటన మహారాణిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోకుల్‌రోడ్డులోని జానకి రెసిడెన్సీలో ప్రణరాజు వసంత (74) అనే వృద్ధురాలు కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తోంది. మంగళవారం ఉదయం దేవునికి దీపం పెట్టుకుంటున్న ఆమె చీరకు నిప్పు అంటుకోవటంతో తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

ఆరిలోవ: ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. జీవీఎంసీ తొమ్మిదో వార్డు హనుమంతవాక దరి క్రాంతినగర్‌లో లింగాల శ్రీనివాస్(25) కలహాలు కారణంగా కొద్ది రోజులుగా కుటుంబానికి దూరంగా ఉంటున్నాడు. భార్య కూడా అందుబాటులో లేదు. దీంతో ఇంట్లో ఒంటరిగా ఉంటున్న ఆయన మంగళవారం ఫ్యాన్‌కు ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఆరిలోవ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని శ్రీను మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కేజీహెచ్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

సృజనాత్మక ఆలోచనలకు సహకారం

ఏయూ క్యాంపస్: సృజనాత్మక ఆలోచనలకు సంపూర్ణ సహకారం అందిస్తామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం నిర్వహిస్తున్న 'ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ సామర్థ్యాల పెంపు'ఒక రోజు వర్క్‌షాప్ పోస్టర్‌ను వీసీ ఆవిష్కరించారు. ఈ నెల 31న నిర్వహించే ఈ కార్యక్రమంలో ఏయూ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాల విద్యార్థులు భాగస్వాములు అవుతారు. అత్యుత్తమమైన 5 ఆలోచనలను ఎంపిక చేసి ఏయూ ఎ హబ్‌లో స్థానం కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య పి.మల్లికార్జునరావు, ఆచార్య కె.రమాసుధ, విభాగ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు గౌతు లచ్చన్న జయంతి
సర్దార్ గౌతు లచ్చన్న జయంతి పోస్టర్‌ను ఏయూ వీసీ ప్రసాదరెడ్డి మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. గ్రీన్ పార్క్ హోటల్ వద్ద ఉన్న సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం వద్ద బుధవారం ఈ వేడుకలు జరగనున్నాయి. బీసీ సంఘం కన్వీనర్ పితాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అలరించిన శ్రీకృష్ణ రాయభారం

మురళీనగర్: స్వాతంత్య్ర దినోత్సవాల్లో భాగంగా మురళీనగర్ వాకర్స్ పార్కులో మంగళవారం సాయంత్రం నిర్వహించిన శ్రీకృష్ణ రాయభారం పద్యనాటకం ఆద్యంతం అలరించింది. నంది పురస్కార గ్రహీతలు శ్రీసాయి కళా నికేతన్ నటులు రాయభార సభలో తమ నట విశ్వరూపాన్ని చూపారు. శ్రీకృష్ణుడు, దుర్యోధనుడు మధ్య జరిగిన సంభాషణలు ఆకట్టుకున్నాయి. నంది అవార్డు గ్రహీతలు బగాది రితీష్ చంద్(శ్రీకృష్ణుడిగా, బి.విజయసారథి దుర్యోధనుడిగా, బీవీఏ నాయుడు ధృతరాష్ట్రుడుగా, ఆచంట వెంకటరత్నం అశ్వత్థామగా నటించారు. వాకర్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పల్లా చంద్రమౌళి, ఎల్‌వీ సుధాకర్ ఇతర కార్యవర్గ సభ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

కనులపండువగా దేవమాత మోక్షారోపణ ఉత్సవాలు


దేవమాత

కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు పరిధి జ్ఞానాపురంలో మంగళవారం దేవమాత మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఉత్సవాన్ని తిలకించడానికి అనేక మంది భక్తులు సెయింట్ పీటర్స్ ప్రాంగణంలో పునీత పేతురు ప్రధాన దేవాలయానికి చేరుకున్నారు. పారిస్ పాస్టిల్ కౌన్సిల్ (పీపీసీ) ఆధ్వర్యంలో ప్రధాన వీధుల్లో స్థానిక అసోసియేషన్లు ప్రదర్శించిన వివిధ వేషధారణలు ఆకట్టుకున్నాయి. దేవమాత మహోత్సవాన్ని పురస్కరించుకుని రెవరెండ్ ఫాదర్ జొన్నాడ జాన్ ప్రకాష్ నేతృత్వంలో విశాఖ అగ్ర పీఠాధిపతులు రెవరెండ్ ఫాదర్ డాక్టర్ మల్లారపు ప్రకాశ్ ప్రత్యేక ప్రార్థనలకు ప్రాధాన్యం ఇచ్చారు. ముందుగా పతాకావిష్కరణ, దివ్యపూజా బలి నిర్వహించారు. వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సాయంత్రం జరిగిన పండగలో పలువురు ఫాదర్లు సందేశం అందించారు. విచారణ సహాయ గురువులు, పీపీసీ సభ్యులు అమర్‌దీప్, ఆదిరెడ్డి చార్లీ పనులు పర్యవేక్షించారు.


సాంస్కృతిక కార్యక్రమాలు తిలకిస్తున్న భక్తులు